

శంకర్‌పల్లి : ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రభావితం చేయడానికి భారీ మొత్తంలో డబ్బులు చేతులు మారుతున్నాయనే సమాచారంతో ఐటీ అధికారులు గురువారం మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సొంత గ్రామమైన మాసాని గూడలో ఉన్న ఆయన వ్యవసాయ క్షేత్రంలో సోదాలు నిర్వహించారు.

## వికారాబాద్‌కు ఎన్నికల వ్యయ పరిశీలకులు

వికారాబాద్, నవంబర్ 2 : అసెంబ్లీ సాధారణ ఎన్నికల సందర్భంగా వచ్చిన ఎన్నికల వ్యయ పరిశీలకులు రత్నాకర్ కాలో, మునిష్ రజనీలకు బుధవారం అనంతగిరి హరిత రిసార్ట్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నారాయణరెడ్డి పుష్పగుచ్ఛాలను అందించి స్వాగతించారు. రత్నాకర్ కాలో ఐఆర్ఎస్ తాండూరు, కొడంగల్ శాసనసభ నియోజకవర్గాలకు వ్యయ పరిశీలకులుగా, వికారాబాద్, పరిగి నియోజకవర్గాలకు మునిష్ రజనీ వ్యయ పరిశీలకులుగా వ్యవహరిస్తారు. జిల్లాలోని నియోజకవర్గాలు, రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టుల వివరాలపై వ్యయ పరిశీలకులు ఆరా తీశారు. వ్యయ పరిశీలకులను స్వాగతించినవారిలో ఎస్పీ కోటిరెడ్డి, రిటర్నింగ్ అధికారులు, అదనపు కలెక్టర్లు రాహుల్‌శర్మ, లింగ్యానాయక్, ఆర్డీవోలు విజయకుమారి, శ్రీనివాసరావు, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, ఎంసీసీ నోడల్ అధికారి ఉపేందర్, డీఆర్డీవో కృష్ణన్, డీఎఫ్‌వో జ్ఞానేశ్వర్, డీసీవో శంకరాచారి ఉన్నారు.



వికారాబాద్ : సీఎం కేసీఆర్‌ను హైదరాబాద్‌లో గురువారం ఎంపీ రంజిత్‌రెడ్డితో వికారాబాద్ సీనియర్ నాయకుడు మహమ్మద్ హఫీజ్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# నేటి నుంచి నామినేషన్లు షురూ..

- 10 వరకు నామినేషన్ల స్వీకరణ
- 13న పరిశీలన
- 15 వరకు ఉపసంహరణకు గడువు
- నామినేషన్ల స్వీకరణకు నాలుగు ఆర్వో కార్యాలయాల్లో ఏర్పాట్లు పూర్తి
- ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ
- నామినేషన్ల దాఖలుకు అంతా సిద్ధం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- ముహూర్తం చూసుకొని నామినేషన్ వేసేందుకు ఏర్పాట్లు
- నేడే ఎన్నికల నోటిఫికేషన్ జారీ

వికారాబాద్, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నేటి నుంచి నామినేషన్ల సందడి మొదలుకానుంది. శుక్రవారం ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానుండడంతోపాటు నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ నెల 10 వరకు నామినేషన్లను దాఖలు చేసేందుకు ఎన్నికల సంఘం గడువిచ్చింది. 13న నామినేషన్ల పరిశీలన ప్రక్రియను చేపట్టనున్నారు. 15 వరకు నామినేషన్లను ఉపసంహరణకు గడువిచ్చారు. జిల్లాలోని వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు సంబంధించి ఎన్నికల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు స్వీకరించనున్నారు.





### నామినేషన్లు దాఖలు చేయాల్సిన ప్రాంతాలు

వికారాబాద్ ఆర్డీవో కార్యాలయంలో వికారాబాద్ రిటర్నింగ్ అధికారి కార్యాలయం, తాండూరు ఆర్డీవో కార్యాలయంలో తాండూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయం, పరిగి తహసీల్దార్ కార్యాలయంలో పరిగి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయం, కొడంగల్ తహసీల్దార్ కార్యాలయంలో కొడంగల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఆయా నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేయాల్సి ఉంటుంది. వికారాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) రాహుల్‌శర్మ, కొడంగల్ నియోజకవర్గ ఆర్వోగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా తాండూరు ఆర్డీవో, పరిగి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా వికారాబాద్ ఆర్డీవోను ఈసీ ఇప్పటికే నియమించిన సంగతి తెలిసిందే.

### శుభ ముహూర్తాన నామినేషన్

అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల ఆర్వోల కార్యాలయాల్లో నామినేషన్లను దాఖలు చేసేందుకు ఏర్పాట్లు అంతా సిద్ధం చేశారు. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు మెతుకు ఆనంద్, పైలట్ రోహిత్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి మంచి ముహూర్తం చూసుకొని నామినేషన్ దాఖలు చేసేందుకుసిద్ధం చేసుకుంటున్నారు. మొదట ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసి, తదనంతరం ముహూర్తం చూసుకొని భారీ ర్యాలీతో వెళ్లి నామినేషన్ వేసేందుకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పరిగి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డి 8న మొదటి సెట్ నామినేషన్‌ను, 10న రెండో సెట్ నామినేషన్‌ను., 9న తాండూరు, కొడంగల్ అభ్యర్థులు పైలట్ రోహిత్ రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి మొదటి సెట్ నామినేషన్‌ను.. వికారాబాద్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ 8న భారీ ర్యాలీతో వెళ్లి నామినేషన్‌ను దాఖలు చేయనున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్‌నారాయణరెడ్డి

## నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు సిద్ధం

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్ : అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తీసుకోవాల్సిన అనుమతులు, ఖర్చుల వివరాలు తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ ప్రతినిధులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. రాజకీయ పార్టీలు, అసెంబ్లీ బరిలో ఉండే అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి ప్రచారాలు నిర్వహించుకోవాలన్నారు. ప్రచారాలకు ఉపయోగించే వాహనాలు, మైకులు, పాటలకు సంబంధించి ఆడియో, వీడియోలలో ఉన్న సమాచారంతోపాటు సంబంధిత అధికారుల వద్ద తప్పనిసరిగా అనుమతులు పొందాలని కలెక్టర్ సూచించారు. అనుమతులకు సంబంధించి కావలసిన ధ్రువపత్రాలను తప్పనిసరిగా సమర్పించాలన్నారు. అనుమతులు లేకుండా ప్రచారంలో ఉపయోగించే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని, కుల మతాలకు అతీతంగా ప్రచారాలు కొనసాగించాలన్నారు. ఓటర్లను రెచ్చగొట్టేలా ప్రచారాలు నిర్వహించకూడదని సూచించారు. ప్రచారాలు నిర్వహించుకునే పార్టీలు, అభ్యర్థులు రోజువారీ ప్రచార వివరాలను అందించి 48 గంటలు ముందుగా రిటర్నింగ్ అధికారి వద్ద అనుమతులు పొందాలని కలెక్టర్ రాజకీయ ప్రతినిధులకు తెలియజేశారు. నామినేషన్ వేసే అభ్యర్థులు ముందుగానే రిటర్నింగ్ అధికారిని సంప్రదించి సమర్పించవలసిన ధ్రువపత్రాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. అభ్యర్థులు ఎన్నికల ఖర్చులకు సంబంధించి ఎప్పటికప్పుడు రిజిస్టర్లలో నమోదు చేయాలని, ఎన్నికల పరిశీలకులు అభ్యర్థుల ఖర్చుల వివరాలను మూడు దఫాలుగా పరిశీలిస్తారని తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన విషయాలు అభ్యర్థుల హ్యాండ్ బుక్‌లో ఉన్నాయని.. పార్టీలు, అభ్యర్థులు వాటిని అనుసరించాలని ఆదేశించారు.

## నామినేషన్ వేసే అభ్యర్థులకు సూచనలు

నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులకు ఎన్నికల సంఘం పలు సూచనలను జారీ చేసింది. అభ్యర్థులు ఫారం-26 అఫిడవిట్‌లో తప్పనిసరిగా పూర్తి వివరాలను పొందుపర్చాల్సి ఉంటుంది. ఒక అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్లు వేసే అవకాశం కల్పించింది. అభ్యర్థులు రెండు ఫొటోలు జతపర్చాల్సి ఉంటుంది, ఒకటి స్టాంప్ సైజ్ ఫొటో నామినేషన్ పేపర్‌పై అంటించుటకు, మరొక ఫొటో అఫిడవిట్‌పై పెట్టాల్సి ఉంటుంది. రూ.10వేలు డిపాజిట్, ఎస్సీ ఎస్టీలకు రూ.5వేలుగా నిర్ణయించారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు తప్పనిసరిగా కుల ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుంది. గుర్తింపు పొందిన జాతీయ లేదా ప్రాంతీయ రాజకీయ పార్టీల తరపున పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్‌ను అదే నియోజకవర్గంలోని ఓటరుగా నమోదైన ఒక్కరే ప్రతిపాదించాల్సి ఉంటుంది. నమోదు చేసుకున్న పార్టీల నుంచిగానీ స్వతంత్ర అభ్యర్థిగాగాని పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్లను అదే నియోజకవర్గంలోని పది మంది ఓటర్లు ప్రతిపాదించాల్సి ఉంటుంది. పోటీ చేసే అభ్యర్థి సంబంధిత నియోజకవర్గం ఓటరు కానట్లయితే సదరు అభ్యర్థి ఓటరుగా నమోదైన నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి నుంచి ఆమోద ఓటరు జాబితా ప్రతిని నామినేషన్‌తోపాటు సమర్పించాల్సి ఉంటుంది. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థిని ప్రతిపాదించేవారు నిరక్షరాస్యులయినట్లయితే రిటర్నింగ్ అధికారి ముందు కూడా వేలిముద్రలు వేయాల్సి ఉంటుంది. ఎన్నికల్లో చేసే ఖర్చులకు సంబంధించి నామినేషన్ దాఖలు చేసే 24 గంటల ముందు కొత్త బ్యాంకు ఖాతా తీసుకోవాల్సి ఉంటుంది. గతంలో తీసిన బ్యాంకు ఖాతాలను అనుమతించబోమని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. నామినేషన్ ఫారంలోని ప్రతీ అంశం పూరించాల్సి ఉంటుంది. ఏదైనా కాలమ్‌లో నింపాల్సింది లేనట్లయితే లేదు, వర్తించదని రాయాలని, డ్యాష్ అని మాత్రం పెట్టొద్దని ఈసీ సూచించింది. నామినేషన్ పత్రంలో అభ్యర్థి తనపై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలను ఫారం-26లో తప్పనిసరిగా పొందుపర్చాలి. విద్యుత్తు, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ నుంచి నీటికి సంబంధించి, ప్రభుత్వం కేటాయించిన వసతిగృహం ఉన్నట్లయితే ఎలాంటి బకాయిలు లేనట్లుగా ధ్రువీకరణ పత్రాన్ని నామినేషన్‌తోపాటు సమర్పించాల్సి ఉంటుంది. నామినేషన్ దాఖలు చేసే ముందు రిటర్నింగ్ అధికారి ముందు భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రతిజ్ఞ చేయాల్సి ఉంటుంది. రిటర్నింగ్ అధికారికి నమూనా సంతకాన్ని ఇవ్వాల్సి ఉంటుంది, అదేవిధంగా తెలుగులో మీ పేరు బ్యాలెట్ పేపర్‌పై ఏ విధంగా ముద్రించాలనేది పోటీ చేసే అభ్యర్థులు పేపర్‌పై రాసి ఇవ్వాల్సి ఉంటుంది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

BUSINESS OFFER

★ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962